# యెంతఘాటు స్వార్థమో

అల్లావుద్దీన్ అద్భుతదీపం అనే ఫైరీటేల్ ఆధారంగా పాతాళభైరవి అనే చిత్రం తీశారు దానిలో కథానాయకురాలు వయసుకాడైన అల్లావుద్దీన్ని చూసింది తరవాత పాడుకుంటుంది యెంత ఘాటుప్రేమయో యెంత తీవ్రవీక్షణమో! కన్నులలో కనినంతనె తెలిసి పోయెనే నా మనసువిరిసెనే. కవి శ్రీశ్రీ దాన్ని అనుకరిస్తూ, పారడీ అంటారు దాన్ని, యెంతఘాటు ప్రేమయో యింత లేటు వయసులో అని నవ్వుతూపాడారు ఆయన రియర్‌లైఫ్‌లో లేట్‌గా ప్రేమించి పెళ్ళాడారేమో కవికి ఒడుదుకులూ అడ్డంకులూ సహజమే నేను వ్రజాకవినీగాను, విప్లవగీతాలూ వ్రాయలేదు కాని స్వార్థం తెలియగానే నవ్వు వచ్చి యెంతఘాటు స్వార్థమో, యెంతవయసుగడిచినా. అని పాడుకుంటూ వుంటాను నాగరకత అంటే స్వార్థమేనేమో అనిపిస్తుంది.

స్వార్థం తెలుసుకుంటే మనల్ని యేమీ చేయలేరు, స్వార్థపరులు చాలామంది, మెత్తని వారిని గుర్తించి తనస్వార్థానికి బలి చేస్తారు. మనిషి బంగారం రంగులోవుంటే, బంగారమంటి మనిషి అనుకున్నా కాని బంగారు రంగులోవున్న మనిషి తన స్వార్థం మెల్లిమెల్లిగా చవిచూపాక, వెగటుగా తోచి. వాడకం లేని తుప్పుపట్టిన యినుములాగా తోచాడు. మొదటి గుర్తించలేకపోయినా అదీ యిబ్బంది, ఆతీయని మాటలు, హైక్లాస్ ఆదర్శాలవెనక యెంతఘాటైన స్వార్థందాచగలిగాడో సమర్థుడు మెరిసేదంతా బంగారం గాదన్నారందుకే జీవితం గతుకుల బాటే, పూలబాటగాదని తెలుసుకున్నా డబ్బుపారేస్తూ, లాకర్లో పెట్టిన వస్తువును చూచుకుని పోవటానికి వచ్చిపోతున్నట్లుండేవి

బంగారురావుగారి రాకపోకలు తానొకటి తలిస్తే దైవమొకటి
తలచింది. దానినే విధి అంటారేమో విధి బలీయమని తెలుస్తూ
అని లైలామజ్నూ ఫిల్మ్‌లో ఖైస్‌పాడతాడు అందుకే తానివ్వ
దలచినంతే యివ్వచ్చాని తలచివుండాలి స్వయం ఉపాధి
వచ్చేవరకే ఆదీనూకాని పూర్తిగాతన మీద ఆధారపడి గుదిబండ
లాగా అయేవ్పటికి, లాకర్లోవుంచిన వస్తువు చౌకబారు నకిలీ
వస్తువులాగా తోచి, లాంకర్లోంచి తీసి విసిరేయాలని పించింది
బంగారురావుకి అదే ఐడియా శ్లేషకవిత్వంలో బైటపెట్టాడు
ఇప్పుడూ బిడ్డతల్లిని గూడా పెళ్లిచేసుకోవటానికి వెనుదీయని
వారు నా ఫ్రెండ్సులోవున్నారు, అన్నాడు బంగారురావు శ్లేష
అర్థమైంది నాకు కొత్తగానూ తోచలేదు, భయమూవేయలేదు,
యెందుకనంటే, ఆత్మీయులూ బంధువులూ యిరుగూ పొరుగూ
పరిచితులూ, వాడునిన్నొదిలేయాలనే ఆలోచనలోవున్నాడు
పిల్లల్నిలాక్కొని, మరొడికందించాలా లేక కేరాష్టర్‌హోమ్‌లో
వుంచి, పిల్లల్ని కాన్వెంటులోదాచాలా అని చూస్తున్నాడు
స్నేహితులను నవ్వుతూ అడుగుతాడట మీకునమ్మకమైన
మనిషికావాలా? యెరగితేలులాగా యెక్కడుంటే అక్కడే
వుంటుంది అని చెప్తూ, నిరూపిస్తూ ధైర్యం నూరి పోశారు,

అన్నిటికీ లాభనష్టాలు బేరీజువేసుకునే అలవాటున్నది
బంగారురావుగారికి అందుకని వదిలించుకోటంలో గూడా లాభ
సాటి పద్ధతి చూశాడు,

ధింక్‌చేశాను చాలాపెట్టుబడిపెట్టానే దీని మీద సంపాదన
చేతకాలేదు తనకాళ్లమీద తను నిలబడేవరకే నాసహాయం
అడుగుతుందని అనుకుంటే, సాయానికి హద్దూపద్దూలేకుండా

పోయింది. ఇన్‌స్పెక్ట్ చేసినదానిమీద వడ్డీ అన్నా చేతులో బడ లేదు, బోనస్‌మాట దేముడెరుగు అని చిరచిరలాడాడు బంగారం

దీన్ని వాడు కోటమెట్లా, పాతవస్తులన్నీ పారేయలేము గదా అని రాత్రీపగలూ మధనపడగా మంచి ఆలోచనవచ్చింది

ఆఁ! అనిచిటికలేశాడు మావిడోయరు అన్న దగ్గరపెడితే లాకర్లో భద్రంగా పెట్టిన విలువైన వస్తువులాగా వుంటుంది, దీనికి సెక్యూరిటీ వుంటుంది, రుచిగావండి పెడుతూ, టైమ్ ప్రకారం అన్నీ అమరుస్తుంది పిల్లల్ని దయిగాచూస్తుంది భయభక్తులతో పెంచుతుంది యేదోకావాలని డిమాండుచెయదు దీరిపిల్లలు బుద్ధిగా చదువుతున్నారు గనక మాపిల్లలుగూడా దీని పిల్లల్ని చూసి నేర్చుకుని బుద్ధిగా బడికెళ్తూ చదువు కుంటారు లేకిమూకతో సహవాసం మానేస్తారు, ఇలాటి ఆలోచన వచ్చినందుకు తనను తానే అభినందించుకున్నాడు బంగారురావు.

రెండోసారి ఘాటైన స్వార్ధానికి బలిపెట్టాలని, అందంగా టిప్‌టాప్‌గా తయారై, నవ్వుమొహం మెరిసిపోగా, తీయగా మాటాడుతూ, వీపు మీదరాస్తూ బుజగిస్తూ వుబ్బవేస్తు మాట్లాడ సాగాడు మొదటి లవ్వర్‌లాగే నటించాడు.

యె బరంట్ ఛెయిల్డ్ డేడ్స్‌ది ఫైర్ అనే సామెతవున్నది ఇదిబంగారం కాదు, తుప్పు పట్టినయినుము అని అర్ధమయాక, మెరుపు కనబడలేదు ఘాటైనస్వార్ధమే కనబడింది యెలాగఁటే

మాఅన్న నీకు రక్షగా వుంటాడు వుచితంగా అన్నీ చేసి పెడతాడు పొమ్ము పొమ్ములోకలుస్తుంది అయనా తనకు

తోచింది తానివ్వగలిగిందిస్తాడు. అంటూ నవ్వితే వామనుని నవ్వులాగేకనబడింది,

త్రివిక్రముడంతే భువనత్రియం నవ్వుతూ, తీయగా మాట్లాడుతూ. నీతాతలెంతగొప్పవారూ! దానకుతుక సాంద్ర ధ్యానవేంద్ర॥ అని పొగడుతు భువనత్రయం లాగేసి తన అన్న యిందుర్నికిచ్చాడు.

నేనూ ఘాటుస్వార్ధంచలి చూసి రాటుదేలానుగదూ,

పూవేలువిడిచిన నేనత్త కాంతమ్మ కూతురు ఇందిర భర్తనుకోల్పోయి దగావడింది ఆస్తిదక్కలేదు పుటింటో అరోవ చాకిరీ చేయలేక, అందర్ని కూచోబెట్టి వండి వడ్డించలేక, యెవ డైనా దయగలవాడు తీసికెళ్ళి దగ్గర పెట్టుకుంటాడేమో అండ దండగా వున్నానని చెప్పుకుంటాను, నీకు తెలిసిన వాడుంటే నన్ను రికమెండ్ చేయివదినా! నీఅత్తవారివేపు అంతా మంచి ప్రావ్రిదాయంగల వారని విన్నాను వదినా। సుశీలవదినా! చచ్చి నీకడుపున పుడతాను నీఋణం తీర్చుకుంటాను నేర్పుగా నన్ను వున్నచోటినించి కదిలించి వంపించువదినా! కనికరం లేని వాళ్ళ మధ్యపాతుకు పోయినా అని నన్ను వాటేసుకుని యేడ్చింది బంగారంగారూ, దానికాదోవ చూపి, సెక్యూరిటీ చూపి ధనడులేనిదాన్ని పుద్ధరించండి బంగారంగారూ హరి చూడండీ వరహావతారమైత్తి భూదేవిని తన కోరలపై పెట్టితెచ్చి నీటినించి ఉద్ధరించాడు మావదిన భూదేవిలాగా అన్నీభరిస్తుంది ఋజువు చేస్తున్నదిగా మీసన్న అందగానే కట్టుగుడ్డలతో వచ్చే స్తుంది మావదిన అని తిప్పికొట్టి తప్పించుకోగలిగాను.

బంగారురావుగారు వెలవెలబోతూ, పెద్దగా నవ్వుతూ వెళ్ళిపోయారు దీనికి నాస్వార్థం తెలిసి పోయినట్టున్నదే, అనుకుని వుండాలి,

గతుకుల త్రోవ వెంటనడుస్తు బండరాయి తాకి పడిపోకుండా, జీసస్ చెప్పిన మాటలు గుర్తుచేసుకుంటూ, హెజ్రోడ్‌ను బై లల్ అనేది అమలు చేస్తు, వద్దవాడు చెడడు అనుకుంటూ బంగారురావుగారి వెంటనడుస్తు పిల్లలు పెద్దవాళ్ళుగావాలి అని ఆశిస్తు నాస్‌పై లెన్స్ గెలుస్తుందని ఆశతో నడుస్తున్నా,

బంగారంగారు మళ్లా టేరీజు వేసుకుని,

యేదోలాభసాటిగానే వున్నది అనుకుని తారు రోడ్డుమీద నడక సాగించారు ఇన్నాళ్టికి తారురేడ్డెక్కానని సంతోషించాను.

కాని, యెంతఘాటు స్వార్థమో, యెంతతీవ్ర వీక్షణమో! కన్నులలో కనినంతనె తెలిసిపోయెనే నామనసు కలగెనే అని పారడీ పాడుకుంటూ వుంటాను.